https://teluguislam.net



# సిఫారసు విషయంలో ఇస్లామీయ భావన

**14వ అంశం:** సిఫారసు చేయటానికి ఎవరిని అనుమతించాలో, మరెవరిని అనుమతించకూడదో నిర్ణయించే అధికారం ఒక్క అల్లాహ్‌కు మాత్రమే ఉంది.

**15వ అంశం:** ఎవరి గురించి సిఫారసును ఆమోదించాలో మరెవరి గురించి ఆమోదించకూడదో నిర్ణయించే అధికారం కూడా కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది.

﴿ يَوْمَ لاَ تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْئًا وَ الْأَمْرُ يَوْمَئِذٍ لِّلَّهِ ۝ ﴾ (19:82)

"ఆ రోజున ఏ మనిషి కొరకూ ఏదైనా చెయ్యటమనేది ఎవరికీ సాధ్యం కాదు. ఆనాడు తీర్పు ఇచ్చే అధికారం పూర్తిగా అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది". *(సూరె ఇన్‌ఫితార్:19)*

﴿ مَنْ ذَا الَّذِیْ يَشْفَعُ عِنْدَهٗ إِلاَّ بِإِذْنِهٖ ۝ ﴾ (255:2)

"దేవుని సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు? *(సూరె బఖర:255)*

﴿ مَا مِنْ شَفِيْعٍ إِلاَّ مِنْ بَعْدِ إِذْنِهٖ ۝ ﴾ (3:10)

"దేవుడు అనుమతి ఇస్తే తప్ప ఎవడూ సిఫారసు చేయలేడు." *(సూరె యూనుస్:3)*

﴿ قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْأَرْضِ ثُمَّ إِلَيْهِ تُرْجَعُوْنَ ۝ ﴾ (44:39)

"ప్రవక్తా! వారికి ఇలా చెప్పు: సిఫారసు అనేది పూర్తిగా అల్లాహ్ చేతిలోనే ఉన్నది. భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి ఆయనే. తరువాత ఆయన వైపునకే మీరు మరలించబడతారు." *(సూరె జుమర్:44)*

**16వ అంశం:** ప్రళయదినాన దేవుడు అనుమతించిన వారే సిఫారసు చేస్తారు. వారు కూడా దేవుడు సూచించిన వారి గురించే సిఫారసు చేస్తారు.

﴿ يَوْمَئِذٍ لاَّ تَنْفَعُ الشَّفَاعَةُ إِلاَّ مَنْ أَذِنَ لَهُ الرَّحْمٰنُ وَ رَضِيَ لَهٗ قَوْلاً ۝ ﴾ (109:20)

"ఆ రోజున సిఫారసు ఏ మాత్రమూ పని చెయ్యదు. కరుణామయుడు ఎవరికయినా అనుమతిని ఇచ్చి అతని మాటను ఆలకించటానికి ఇష్టపడితే తప్ప." *(సూరె తాహా:109)*

https://teluguislam.net


"అల్లాహ్ ఏ వ్యక్తి విషయంలో సిఫారసుకు అనుమతి ఇచ్చాడో, ఆ వ్యక్తికి తప్ప మరెవరికినీ ఏ సిఫారసూ అల్లాహ్ సమక్షంలో లాభదాయకం కాదు." *(సూరె సబా:23)*

﴿ وَ لَا تَنفَعُ الشَّفَاعَةُ عِندَهُ إِلَّا لِمَنْ أَذِنَ لَهُ ۝﴾ (23:34)

"ఆ రోజున నోరెత్తటానికి ఎవరికీ గుండెలు ఉండవు, దేవుని అనుమతితో ఏమైనా మనవి చేసుకోవటం తప్ప". *(సూరె హూద్:105)*

﴿يَوْمَ يَأْتِ لَا تَكَلَّمُ نَفْسٌ إِلَّا بِإِذْنِهِ ﴾ (105:11)

**17వ అంశం:** ఏకదైవోపాసన సత్యమని ధృవీకరించి, ఆపై దాన్ని ఆచరించిన వారే సిఫారసు చేయటానికి అర్హులు.

﴿ وَ لَا يَمْلِكُ الَّذِينَ يَدْعُونَ مِن دُونِهِ الشَّفَاعَةَ إِلَّا مَن شَهِدَ بِالْحَقِّ وَ هُمْ يَعْلَمُونَ ۝﴾ (86:43)

"అల్లాహ్‌ను కాదని బహుదైవారాధకులు వేడుకునే దేవుళ్ళకు సిఫారసు చేసే అధికారం ఏ మాత్రమూ లేదు. జ్ఞానం ఆధారంగా సత్యవాక్కు (ఏకదైవోపాసన) ను ధృవీకరించినవారికి తప్ప". *(సూరె జుఖ్రుఫ్:86)*

**18వ అంశం:** ప్రళయదినాన దేవుని ఔన్నత్యాన్ని, ఆయన గొప్పదనాన్ని చూసి భయంతో (ఒక్క ముహమ్మద్ (సల్లం) తప్ప మిగతా) దైవ ప్రవక్తలందరూ ఆఖరికి ఇబ్రాహీమ్ (అలైహి), మూసా (అలైహి), ఈసా (అలైహి) లాంటి అగ్రప్రవక్తలు సయితం దైవసన్నిధిలో సిఫారసు చేయటానికి వెనుకాడతారు.

గమనిక: 31వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**19వ అంశం:** బహుదైవారాధనకు పాల్పడనివారి సిఫారసు మాత్రమే స్వీకరించ బడుతుంది.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا إِنِّي سَمِعْتُ رَسُولَ اللّٰهِ ﷺ يَقُولُ (( مَا مِنْ رَجُلٍ مُسْلِمٍ يَمُوتُ فَيَقُومُ عَلَى جَنَازَتِهِ أَرْبَعُونَ رَجُلًا لَا يُشْرِكُونَ بِاللّٰهِ شَيْئًا إِلَّا شَفَّعَهُمُ اللّٰهُ فِيهِ )) رَوَاهُ مُسْلِمٌ (١)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) తెలియజేశారు: ఏ ముస్లిం అయినా చనిపోయినప్పుడు, అతని జనాజా నమాజులో అల్లాహ్‌కు ఇతరుల్ని సాటి కల్పించని వారు నలభై మంది గనక పాల్గొంటే ఆ మృతుని విషయంలో ఆ నలభై మంది చేసే సిఫారసును దేవుడు ఆమోదిస్తాడు. *(ముస్లిం)*★

**20వ అంశం:** సిఫారసు స్వీకరించబడేది కూడా బహుదైవారాధనకు ఒడిగట్టని వారి గురించి మాత్రమే!

గమనిక: 35వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

---

★ సహీహ్ ముస్లిం జనాయెజ్ ప్రకరణం